ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు

సత్తుపల్లి: మ్యానిఫెస్టో వివరిస్తున్న సండ్ర సతీమణి, సత్తుపల్లి రూరల్: సదాశివునిపాలెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న సండ్ర తనయులు, తల్లాడలో నాయకులు, కార్యకర్తలు

సత్తుపల్లి, నవంబర్ 20: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ సోమవారం సండ్ర సతీమణి మహాలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందించేందుకు సండ్ర కృషిచేశారని, త్వరలోనే అందరికీ దళిత బంధు అందుతుందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచి మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, ఆత్మచైర్మన్ వనమా వాసు, నాయకులు షేక్ రఫీ, అంకమరాజు, మాధురి మధు, కోనేరు నాని, చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి, అమరవరపు విజయనిర్మల, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి: ఇస్త్రీ చేస్తున్న సండ్ర సతీమణి మహాలక్ష్మి

పెనుబల్లిలో..

పెనుబల్లి, నవంబర్ 20: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు సోమవారం పెనుబల్లిలో ప్రచారం చేపట్టారు. సర్పంచ్ తేజావత్ తావునాయక్, బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభిమానులు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సండ్రతోనే సత్తుపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ తోడ్పాటునందించి సండ్ర గెలుపు కృషి చేయాలని కోరారు. తెలిపారు.

సదాశివునిపాలెం, కాకర్లపల్లిలో..

సత్తుపల్లి రూరల్, నవంబర్ 20: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం తనయులు భార్గవ్, తేజ్ మండలంలోని సదాశివునిపాలెంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇప్పటికే నాన్న గారిని మూడుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలు ఆశీర్వదించి గెలిపించారని, మరోమారు కేసీఆర్ ఆశీర్వాదంతో బరిలో ఉన్న నాన్నను గెలిపించాలని కోరారు. అదేవిధంగా కాకర్లపల్లిలో బీఆర్ఎస్ నాయకులు సండ్ర గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుపై ఓటు వేసి సండ్రను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంబూరు సరస్వతి, నాయకులు కాలినేని వెంకటేశ్వరరావు, దామోదర్‌రెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి, పెద్దిరాజు, కంచర్ల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సాదు శివరామకృష్ణ, కృష్ణయ్య, వాసు, కర్నాటి భద్రం, చిట్టిబాబు, చింతల రవి, పుల్లారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడలో..

తల్లాడ, నవంబర్20: సత్తుపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు కోసం ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి సండ్రను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైరా ఏఎంసీ వైస్‌చైర్మన్ దూపాటి భద్రరాజు, ఉపసర్పంచ్ గుండ్ల వెంకట్, గుండ్ల నాగయ్య, శివ, చలాల రామ్, గుండ్ల సురేష్, ఇజ్జగాని గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, సత్తుపల్లి రూరల్: బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాయకులు, సత్తుపల్లి: ఓట్లు అభ్యర్థిస్తున్న సండ్ర మహాలక్ష్మి

నేడు మండలంలో సండ్ర ఎన్నికల ప్రచారం

సత్తుపల్లి రూరల్, నవంబర్ 20: బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య మంగళవారం మండలంలో ప్రచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాగంటి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు తాళ్లమడ, 10 గంటలకు బేతుపల్లి, 11 గంటలకు గంగారం, 12.30 గంటలకు రామగోవిందాపురం, 2.30 గంటలకు పాకలగూడెం, 3.15 కిష్టాపురం, 4.30 గంటలకు తుంబూరు, 5.45గంటలకు సదాశివునిపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు వైరాలో ప్రజా ఆశీర్వాద సభ

కొణిజర్ల, నవంబర్20: వైరాలో మంగళవారం జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మండలంలోని పలుగ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో నాయకులు వై.చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, పోట్ల శ్రీనివాసరావు, శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

టేకులపల్లి, నవంబర్ 20: మండలంలోని తొమ్మిదోమైలు తండా అంగన్‌వాడీ-1, 2 సెంటర్లో సూపర్‌వైజర్ అనురాధ ఆధ్వర్యంలో సీడీపీవో కేఎం తార సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాస వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి, నవంబర్ 20: సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బాల వికాస్ విద్యాలయం విద్యార్థులు, సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థి ఎస్‌కే సమీరా గ్రేడ్-2 హిందీ విభాగంలో తృతీయ స్థానం సాధించారని పాఠశాల కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. జిల్లా స్థాయిలో అశ్రిత అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సత్యసేవా సమితి కన్వీనర్ చీకటి వెంకటరామారావు నుంచి షీల్డ్, సర్టిఫికెట్ అందుకుంది. విజేతలను పులి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఖమ్మం మార్కెట్‌కు పోటెత్తిన తెల్ల బంగారం

ఖమ్మం వ్యవసాయం, నవంబర్ 20: నగర వ్యవసాయ మార్కెట్‌కు సోమవారం వివిధ జిల్లా ల నుంచి తెల్ల బంగారం పోటెత్తింది. ఆదివారం సెలవు తరువాత తిరిగి క్రయవిక్రయాలు ప్రారంభమయ్యాయి. ఉదయం ఆన్‌లైన్ బిడ్డింగ్ సమయానికి పత్తియార్డుకు 15,776 బస్తాలను రైతులు తీసుకొచ్చారు. దీంతో పత్తి యార్డుకు తెల్లబంగారం కళ వచ్చింది. అనంతరం జరిగిన అన్‌లైన్ బిడ్డింగ్‌లో గరిష్ట ధర క్వింటాల్ రూ.6,825 పలుకగా, మధ్య ధర క్వింటాల్ రూ.6,700, కనిష్ట ధర క్వింటాల్ రూ.4,700 చొప్పున ధర నిర్ణయించి పత్తిపంట ఖరీదుదారులు కొనుగోలు చేశారు.

పత్తి యార్డుకు రైతులు తీసుకొచ్చిన పత్తిబస్తాలు

ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

ఓటు ఆకారంలో కుర్చున్న విద్యార్థులు

వేంసూరు, నవంబర్ 20: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండలంలోని కొండూరు జడ్పీఎస్ఎస్ హెచ్ఎం బొంతు శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాఠశాలలో ఓటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఓటు ఆకారంలో కుర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు ద్వారానే సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

సత్తుపల్లి, నవంబర్ 20: ఓటర్లను చైతన్యం చేసేందుకు కొత్త ఓటర్లను అవగాహన కల్పించేందుకు జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పట్టణంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రాంగణం నుంచి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థులు, అధ్యాపకులు ర్యాలీ నిర్వహించి రింగ్‌సెంటర్‌లో మానవహారం ఏర్పాటుచేశారు. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఓటును నిర్భయంగా, న్యాయబద్ధంగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ రామచందర్‌రావు, రాంబాబు, అధ్యాపకులు వినోద్‌కుమార్, బంగారి, మధు, కరీమ్, రవికుమార్, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, పీర్‌సాహెబ్, శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త, ఉపాధ్యాయుడు కంభంపాటి వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

'మిస్ట్'లో మైనింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్

సత్తుపల్లి టౌన్, నవంబర్ 20: కొత్తూరులోని మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ 3, 4వ సంవత్సరం మైనింగ్ విద్యార్థులకు వారం రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చలసాని హరికృష్ణ సోమవారం తెలిపారు. వర్క్‌షాప్‌లో విద్యార్థులకు అండర్‌గ్రౌండ్ కోల్‌మైన్ డిజైనింగ్, ఓపెన్‌కాస్ట్ మైనింగ్, మెటల్ మైనింగ్ మెథడ్స్‌ను కనుగొనుటకు ట్రిడెక్ సాఫ్ట్‌వేర్‌పై వారం రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతో కూడిన ప్రాక్టికల్స్ నాలెడ్జ్, స్కిల్స్‌ను పెంచుకోవడం ద్వారా త్వరగా ఉద్యోగ అవకాశాలను పొందగలుగుతున్నారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ డీన్ జాకీర్‌హుస్సేన్, ఐక్యూ ఏసీ క్వార్డినేటర్ రామచందర్‌రావు, విభాగం అధిపతి రాఘవరాజు, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ మధుబాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం

గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టించుకున్న మాలధారులు

తల్లాడ, నవంబర్ 20: మండలంలోని నూతనకల్ గ్రామంలో రామాలయంలో కార్తీకమాసం సోమవారాన్ని పురస్కరించుకొని అయ్యప్పల ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. 41 రోజుల పాటు దీక్ష చేసిన మాలధారులు కర్నాటి ప్రభాకర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టించుకొని శబరిమలైకు బయల్దేరారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.